# అడల్ట్స్ ఓన్లీ కథ



# అనురాగ సంగమం

కొవ్వూరి పద్మావతి

''ఇదుగో వదినా! ఇక మీ ముచ్చట్లు ఆపేసి ఆ పిల్లని ముస్తాబు చేసేదేమైనా వుందా లేదా? చేయాల్సిన పనులు చాలా వున్నాయి. లేవండి లేవండి'' తొందర చేసింది అన్నపూర్ణమ్మ.

ఆమె మాటలకు వసారాలో కూర్చుని కాలక్షేపం కబుర్లాడుకుంటున్న మధ్య వయస్కులైన ఇద్దరాడ వాళ్ళు తీరుబడిగా లేచి నిలబడ్తూ ''నీకంతా తొందరే వదినా!'' వాళ్ళల్లో ఒకామె అంది.

''మీకలాగే అన్పిస్తుంది. సాయంత్రం ఆరయ్యింది. వచ్చిన వాళ్ళందరికీ రాత్రి భోజనాలు ఏర్పాటు చెయ్యాలి. ఒక్కోళ్ళకి

**శృంగార కథల పోటీలో బహుమతి అందుకున్న రచన**

ఒక్కో పని పురమాయించి వచ్చేసరికి ఈ టైమయ్యింది. ఇప్పట్నించి చేస్తేనే కానీ అప్పటికి తెమలలేం. ఇంతకీ ఈ అమ్మాయేం చేస్తుందీ?'' అంటూ కోడలు మంజీర ఉన్న గదిలోకి వెళ్ళింది. ఆమెని వెంబడించారు ఆడవాళ్ళిద్దరూనూ.

అన్నపూర్ణమ్మ, వాళ్ళు గదిలోకి రావడంతో.. ముక్కాలి పీటమీద కూర్చుని చిక్కుపడిన తడి తలను చేతివేళ్ళతో పాయలుగా విడదీస్తున్న మంజీర లేచి నిలబడింది. మర్యాదపూర్వకంగా ఆ చర్య ఆమెకు అత్తగారి పట్ల, పెద్దల పట్ల గల గౌరవభావాన్ని వ్యక్త పరచింది. మనిషి గుణగణాలు ప్రవర్తనబట్టే కదా తెల్సేది. కోడలి వినయస్వభావానికి సంతోషపడింది అన్నపూర్ణమ్మ మనసు.



''అరె జుట్టంతా నీళ్ళోడుతుందే..'' ప్రక్కనే దండెం మీద తువ్వాలు తీసి మంజీర తలను సున్నితంగా వత్తసాగింది.

అత్తగారి స్పర్శలోని ఆప్యాయతకు ఆమె మనసు ఒకలాంటి భావానికి లోనయ్యింది.

''ముందు ఈ జుత్తుకి కాస్తంత సాంబ్రాణి ధూపం వేసిన తర్వాత జడ వేయండి. లేదంటే జలుబు చేస్తుంది'' కోడలి ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఆమె గొంతులో.


''జడ చుట్టూ విరజాజి మాలను మెలి తిప్పేసి కనకాంబరాలు జడపైన పెట్టండి. మల్లెలు, గులాబీలు మంచం మీద చల్లడానికి పనికొస్తాయి'' పూలను వేటికవి వేరు చేస్తూ చెప్పింది.

''ఈ చిన్న జరీ అంచున్న చీర కట్టించేసి, ఎక్కువ నగలు పెట్టమాకండి. ముస్తాబు పూర్తయిన తర్వాత అమ్మాయిని హాల్లోకి తీసుకొచ్చేసెయ్యండి. వచ్చిన దంపతులందరికీ పిల్లలిద్దరి చేతుల మీదుగా తాంబూలాలిప్పించాలి. ఈరోజున ఎంత మంది దంపతులకు తాంబూలాలిస్తే వీరి దాంపత్య జీవితం అంత సజావుగా చక్కగా సాగిపోతుంది'' ఒకదాని వెనుక ఒకటి పనులు వరుసగా అప్పచెప్పి కోడలిని ఓసారి తృప్తిగా చూసుకుని ''తాంబూలాలు సర్దాలి. నే వస్తాను'' అంటూ వెళ్ళిపోయింది అన్నపూర్ణమ్మ.

పనులన్నీ ఒక పద్ధతిలో సక్రమంగా జరగాలన్న ఆత్రం ఆమె మాటల్లో.

''అమ్మయ్య వాన వెలిసినట్టయింది. మా అన్నపూర్ణొదినకు కోడలి మీద ఎంత ప్రేమో! అలాంటి అత్తగారు దొరకడం నిజంగానే నీ అదృష్టమమ్మాయ్!'' మంజీర నుద్దేశించి అంటూ అలంకరించడం ప్రారంభించారు.

అన్నపూర్ణమ్మ రంగనాధంల ఏకైక కుమారుడు మధుకర్. పెద్దలు కుదిర్చిన వివాహాలు అంతగా లేని ఈరోజుల్లో తమ కొడుక్కి మంచి సంబంధం చూసి మంజీరతో అతడి వివాహం అంగరంగవైభవంగా జరిపించారు.



పెద్దలు పెట్టిన ఆనవాయితీలకు, ఆచారాలకు, సంప్రదాయాలకు ఏదో ఒక కారణం, ప్రయోజనం వుండి వుంటుందన్న ఉద్దేశంతో, తలపెట్టే ఏ కార్యక్రమైన శాస్త్రోక్తంగా సంప్రదాయ బద్ధంగా జరుగుతుంది వారింట. ఆయా ఆచారాలు, సాంప్రదాయాలు ఎదుటివారి మనసు నొప్పించనంత వరకూ ఆచరణీయమని ఆ దంపతుల నుండి ఎవరైనా గ్రహించవలసినదే.

ప్రస్తుతం జరుగుతున్న కొన్ని వివాహాలలో పూర్వపు వైభవంగానీ, ఆనందానుభూతులు గానీ కానరావట్లేదు. ఏదో కాంట్రాక్ట్ కుదుర్చుకోవడానికన్నట్టుగా సుముహూర్త సమయాలకు కళ్యాణమండపాలకు చేరుకుని పురోహితుడు నిర్వహింప చేసే తంతును యాంత్రికంగా, అన్యమనస్కంగా చేస్తున్న నవ వధూవరులు, సూత్రధారణ అయిపోతే 'ఓ పనైపోతుంది' అనుకునే పెళ్ళి పెద్దలు, ఫేషన్ పెరేడ్‌కి వచ్చినట్టుగా బంధుమిత్రులు, ఒకర్నొకరు నెట్టుకుంటూ, తోసుకుంటూ ఆరగిస్తున్న పదార్థాల పేర్లేమిటో కూడా తెలియని 'బఫే విందులు', 'హాయ్, బై' పలకరింపులు, వీడ్కోళ్ళు అంతా కృత్రిమత్వమే. అతిథులను మనసారా పలకరించి ఆహ్వానించి ఆదరించే వారే అరుదయ్యారు.

వీటన్నింటికీ విరుద్ధంగా ఆదరంతో మంచి విందుభోజనం పెట్టారు. ఈ కాలంలో కూడా ఇలా సాంప్రదాయ బద్ధంగా పెళ్ళిళ్ళు జరుగుతున్నాయా అన్పించేలా జరిగింది మధుకర్, మంజీరల వివాహం.

★ ★ ★

పెళ్ళి తర్వాత జరిగే 'ఆ' శుభ కార్యం ఆరోజు జరుగబోతోందక్కడ. వరసయిన వారి మధ్య ఆటపట్టింపు మాటలతోను, బంధుమిత్రుల సందడితోనూ అన్నపూర్ణమ్మ హడావిడితోనూ చాలా ఆహ్లాదంగా, ఆనందంగా వుంది పెళ్ళివారిల్లు. మధుకర్, మంజీరలిరువుర్ని ఊయల బల్లమీద ఎదురెదురుగా కూర్చోబెట్టారు.

గుండ్రటి ముఖం, సంపెంగ మొగ్గల్లాంటి నాసిక, కలువరేకుల్లాంటి కళ్ళు, కుందనపు బొమ్మలా ఒద్దికగా తలవంచుకుని కూర్చుంది మంజీర.

పట్టు పంచె లాల్చీ వత్తైన ఉంగరాల జుత్తు, విశాలమైన ఫాల

## బలవంతురాలు ఇలియానా!

కుర్రకారుని వెర్రెక్కించే క్రేజీ స్టార్ ఇలియానాని మీ పేరుకి అర్థం ఏమిటీ అని అడిగితే- 'క్రైస్తవ జానపద కథల్లో అత్యంత బలవంతురాలైన ఓ మహారాణి పేరు ఇలియానా. ఆమెలా నేనూ బలవంతురాలిగా వుండాలని కాబోలు మా పేరెంట్స్ ఆ పేరు నాకు పెట్టారు' అని చెప్పింది. మరి మీరు మరీ నాజూగ్గా వుంటారు కదా! బలం వుందా అసలు? అని అన్నామనుకోండి. 'నన్ను చూస్తే నాకు శారీరకంగా అంత బలం వుందాని మీకు డౌట్ రావచ్చు. కానీ మానసికంగా నాకున్న బలం మామూలుది కాదండోయ్' అని నవ్వేస్తుంది. నిజమే! దృఢసంకల్పం గల మనిషి కాబట్టే ఇంత చిన్నవయసులో అంత బిజీ స్టార్ అయిపోయింది.

భాగం, తిన్నగా గీత గీసినట్టు పట్టుదలకు ప్రతీకలా ఉన్న నాసిక హుందాతనంతో చూడచక్కగా ఉన్నాడు మధుకర్.

''మేడ్ ఫర్ ఈచ్ అదర్ లా వున్నారిద్దరూ..''

మైదానంలో జరిగే ఆటల పోటీలను ఆసక్తిగానూ, గెలుపెవరిదోనని ఉత్కంఠగా చూసే ప్రేక్షకుల్లాగా.. ఊయల బల్ల చుట్టూ చేరి చాలామంది ఆడవాళ్ళు మధుకర్, మంజీరల నడుమ జరగబోయే రకరకాల తంతులను వీక్షించడానికి సిద్ధంగా వున్నారు. వారికి కాస్త దూరంగా గుంపుగా మగవాళ్ళు నిలబడి ఇటువైపే చూడసాగారు.

''బాబూ! ఈ గంధం కాస్తంత తీసుకుని అమ్మాయి చెక్కిళ్ళకు రాసి, ఈ కుంకుమతో నుదుటన బొట్టుపెట్టు నాయనా!'' అక్కడున్న వాళ్ళందరిలో కాస్త వయసులో పెద్దగా వున్న ముత్తయిదువ చెప్పినట్టు, బుద్ధిమంతుడిలా చేసాడు మధుకర్.

''అమ్మాయ్ నువ్వు కూడా అబ్బాయికి గంధం బొట్టు పెట్టమ్మా!''

ఉంగరం వేలు గంధంలో ముంచి వంచిన తల ఎత్తకుండానే బొట్టుపెట్టే ప్రయత్నంలో గంధాన్ని అతడి ముక్కుకి రాసేసింది. ఆమె చర్యని ఆసక్తిగా గమనిస్తున్నవారంతా ఆ పనికి ఒక్కసారి గొల్లుమన్నారు. తాను చేసిందేమిటో తెలిశాక సిగ్గుతో ఆమె బుగ్గలు ఎరుపెక్కాయి. గంధం రాసి చేయి వెనక్కి తీసుకునేంతలో కుడి చేతితో ఆమె చేతిని అలవోకగా పట్టుకుని చిన్నగా నొక్కి వదిలాడు మధుకర్. తనువంతా ఏదో తెలియని అలజడి ఆమెకు.

పూబంతులాటలో అతడు విసిరిన పూబంతి ఆమె ఎదను సూటిగా తాకి వింత పరవశానికి లోనయింది. ఆ తర్వాత ఒకరికొకరు స్వీట్ తినిపించుకోవడం తాంబూల సేవనం మొదలయినవన్నీనూ. ఈ కార్యక్రమం జరుగుతున్నంత సేపూ అక్కడున్నవారంతా రెండు పక్షాలుగా విడిపోయి మధుకర్‌కి కొందరు, మంజీరకు కొందరు వత్తాసు పలుకుతూ ఉత్తేజపరచసాగారు.

అదంతా ఓ ఆనందాల వెల్లువ.

అప్పటివరకు ఎవరికెవరూ తెలియకుండానే మూడుముళ్ళ బంధంతో ఒకటై కలిసి జీవితాన్ని పంచుకోవడానికి సిద్ధపడిన ఇద్దరి మధ్యనున్న బిడియం, బెరుకుల తెరలు తొలగి, చొరవు, సాన్నిహిత్యం పరస్పరానురాగం ఏర్పడడానికి పెద్దలు వారితో చేయించే చిలిపి ఆటలు, పోటీలు, పందేలు ఇంకా ఎన్నెన్నో...

ఏ క్షణంలో తలచుకున్నా మనసు పరవశించి పులకరించే 'మధురానుభూతులవి'. ఎన్నటికీ తరగని హృదయంలో నిక్షిప్తమయిన 'గుప్తధనాలవి'.

''ఇద్దరూ కల్సి ఈ తాంబూలాల్ని దంపతులకివ్వండి'' అంటూ తాంబూలాలు సర్దిన పళ్ళాన్ని మధ్యలో ఉంచింది అన్నపూర్ణమ్మ.

దంపతులందరికీ మంజీర మధుకర్‌ల చేతుల మీదుగా తాంబూలాలిప్పించారు.

ముత్తయిదువలు పాటలు పాడి హారతిచ్చి అక్షతలు చల్లి ఆశీర్వదించారు.

''బాబూ నీవు మేడమీది గదిలోకి వెళ్ళు. కొంచెం సేపు పోయిన తర్వాత అమ్మాయిని తీసుకొస్తాం'' అనడంతో ఒళ్ళో పడిన అక్షతల్ని దులుపుకుని మెల్లగా లేచి పై గదిలోకి వెళ్ళడానికి తయారయ్యాడు మధుకర్.

★ ★ ★

తమకోసం ప్రత్యేకంగా అలంకరించిన గదిలోకి అడుగుపెట్టిన మధుకర్ మనసు మధురోహలతో నిండిపోయింది.

గదంతా వ్యాపించిన మత్తయిన పరిమళం నిదురించిన కోరికల్ని తట్టిలేపేదిలా వుంది. కిటికీలకు లైట్ పింక్ కలర్ కర్టెన్స్. గది మధ్యలో డబుల్ కాట్ మీద తెల్లని బెడ్‌తో పాటు పిల్లో కవర్స్ మీద 'స్వీట్ డ్రీమ్స్' అన్న అక్షరాలు ఎంబ్రాయిడరీ చేసి




పెన్నా సిమెంట్ వారి దీపావళి శుభాకాంక్షలు

పెన్నా గోల్డ్
పోర్ట్‌లాండ్ పొజులోనా సిమెంట్

పెన్నా సూపర్
OPC 43 గ్రేడ్ సిమెంట్

పెన్నా సురక్ష
పోర్టులాండ్ స్లాగ్ సిమెంట్

పెన్నా పవర్
OPC 53 గ్రేడ్ సిమెంట్

PENNA CEMENT INDUSTRIES LTD.
ROAD NO. 3, BANJARA HILLS, HYDERABAD- 500 034.
Ph : 91-40-23353945, 23353950, 23353952 . FAX : 91-40-23353951
E.mail : marketing@pennacements.com , www.pennacements.com

Geetha Maruti

వున్నాయి.

బెడ్ మీద చల్లిన మల్లెమొగ్గలు మధ్యలో గులాబీలతో పేర్చిన 'లవ్ సింబల్' దాని గుండా దూసుకు పోతున్న మల్లెల బాణం.

సరససల్లాపాల క్రీడా వేదిక అది. క్రీడల్ని ప్రతిబింబించడానికన్నట్టుగా మంచానికి రెండు వైపులా గోడలకు నిలువుటద్దాలు. ఆ ప్రక్కనే గోడమీద ఇంద్రధనుస్సు ఆకారంలో 'తొందరపడకు సుందర వదనా' అన్న చిలిపి స్లోగన్ రాశారెవరో. టీపాయ్ మీద రకరకాల స్వీట్స్, పళ్ళు, ఒక కూల్‌డ్రింక్ రెండు స్ట్రాలు, ఒక చిన్న టైంపీస్ ఒక్కొక్కటి పరికిస్తున్న మధుకర్ పెదవుల మాటున చిరునవ్వు.

క్షణక్షణానికి అతడి ఆత్రుత ఎక్కువ కాసాగింది. తన జీవిత భాగస్వామి రాకకోసం ఒళ్ళంతా కళ్ళు చేసుకుని వేచి చూడసాగాడు.

ఒక్కసారే తలుపు దగ్గర నవ్వులు గాజుల గలగలలూ వినిపించడంతో అటు ప్రక్క దృష్టి సారించాడు. మంజీరను గదిలోకి నెట్టి బయట నుండి గడియ వేశారెవరో.

చేతిలోని పాల్గ్లాసుతో తలవంచుకుని అక్కడే నిలబడి వుంది. తదేకంగా చూశాడు. పొందికగా పొడవుకు తగ్గ అవయవ సౌష్టవంతో చేయి తిరిగిన శిల్పి చెక్కిన పాలరాతి శిల్పంలా వుంది. అంతవరకూ ఆమెరాక కోసం ఎంతో ఎక్సయిటింగ్‌గా ఎదురుచూసిన అతడికి ఆమె గదిలోకి రావడంతోనే కాస్త కంగారుగా ఫీలయ్యాడు. ఉద్వేగంగా వుంది. పెళ్ళయితే జరిగింది కానీ తామిద్దరికీ పూర్వ పరిచయం లేదు. పెళ్ళయిన తర్వాత కూడా ఇల్లంతా బంధువులతోనూ స్నేహితుల తోనూ నిండివుండడం వలన తామిద్దరికీ మాట్లాడుకునే అవకాశమే కుదరలేదు. ఏదో పెళ్ళి చూపుల్లో పొడి పొడి మాటలు తప్ప, పోనీ తర్వాతయినా చొరవ చేసి మాట్లాడుదామనుకుంటే ఎవరైనా ఆటపట్టిస్తారేమోనని సిగ్గు. తన ప్రవర్తనకి తనకే చికాకు కలిగింది.

మెల్లగా తన దగ్గరకెళ్ళి చేతిలోని పాల్గ్లాసందుకుని ప్రక్కనే ఉన్న టీపాయ్ మీద పెట్టి అపురూపమయిన వస్తువునేదో తాకినట్టు నెమ్మదిగా చేయి పట్టుకుని నడిపించి తీసుకు వచ్చి మంచం మీద కూర్చోబెట్టాడు.

మంచం అంచున అంటీ అంటనట్టుగా కూర్చుంది తలదించుకుని.

''ఏంటీ.. ఇదంతా సిగ్గే!'' అన్నాడు.

ఆమె నుండి ఎటువంటి ప్రతిస్పందన లేకపోవడంతో తనే చొరవ చేసి చుబుకం క్రింద చేయిపెట్టి మొహాన్ని పైకెత్తాడు.

ఆ కళ్ళల్లో కోపంతో కూడిన తిరస్కారభావం.

ఏమై వుంటుంది తనెందుకలా వుంది. కొంపతీసి ఈ పెళ్ళి ఇష్టం లేదు, మరెవర్నో ప్రేమించాను. పెద్దల బలవంతం మీద ఈ పెళ్ళికొప్పుకున్నాను అంటుందేమో! తను చూసిన సినిమాల పరిజ్ఞానంతో ఏవేవో ఊహించుకోసాగాడు.

మళ్ళీ సంభాళించుకుని ''మంజీరా! చెప్పు ఏమయింది భయమా?'' అనునయంగా వున్నాయి మధుకర్ మాటలు.

''మగవాడికి కేవలం ఒకే స్త్రీతో సంబంధం వుండదు అని ఎక్కడో విన్నట్టు గుర్తు. మీ గతం గురించి తెల్సినప్పుడు అది నిజమే అన్పించింది'' అంది ప్రస్తుతం తన ప్రవర్తనకు కారణం వివరించే ప్రయత్నంలో అప్పచెప్పినట్టుగా.

ఆమె మాటల్లోని ఆంతర్యం అర్థంకాక తెల్లమొహం వేశాడు.

''అసలు నువ్వు దేని గురించి మాట్లాడుతున్నావ్'' విషయం తెల్సుకోవాలనే ఆత్రం.

''మీకు రాజమ్మకు గల సంబంధం గురించి'' స్థిరంగా పలికిందామె కంఠం.

''రాజమ్మా!'' నీళ్ళు నమిలాడు.


''అంతేలెండి. ఎంతైనా మగవాళ్ళు కదా.. మీ బుద్ధెక్కడకు పోతుంది'' మొత్తం మగజాతినే నిందిస్తూ చులకనగా అంది భర్తవంక చూస్తూ.

తొలిరాత్రే ఇలా నిలదీస్తూ మాట్లాడుతోందే, ఎంత ధైర్యం! ఏదైనా కానీ.. తననుకున్నట్టు నేను మంచివాణ్ణే కానన్న అభిప్రాయం పోవాలంటే గతంలో నేను తెలిసీ తెలియక చేసిన పొరపాటు గురించి తద్వారా తానునుభవించిన మానసిక వేదన గురించి వివరించి తీరాలి. భార్యాభర్తల మధ్య రహస్యాలు వుండకూడదు. అపోహ అపార్థంగా మారక ముందే నా గతం తనకి అవగతమవ్వాలి. మనసులో అనుకుని కిటికీ దగ్గరగా వెళ్ళి కర్టెన్ చిన్నగా తొలగించి ఆకాశం వంక చూస్తూ.. సినిమా స్టయిల్‌లో ఫ్లాష్‌బ్యాక్ చెప్పడం ప్రారంభించాడు.

చేసిన తప్పుని ఒప్పుకోవడం అందుకు దారితీసిన పరిస్థితిని వివరించడం మంచివారి లక్షణం.

★ ★ ★

అవి నేను ఇంజనీరింగ్ చదవడానికి పట్నానికి వచ్చిన రోజులు. తొలిసారిగా అమ్మానాన్నకు దూరంగా



## వెజిటేరియన్ ఐశ్వర్య

**ఐశ్వర్యా రాయ్‌కి ఈమధ్య ఓ జ్యోతిష్యుడు సలహా ఇచ్చాట్ట- ఏమని? ఇక నుంచి పూర్తి శాకాహారిగా ఆమెని మారమని చెప్పాట్ట. మాంసాహారం మానేసి ఇలా శాకాహారిగా మారడం వల్ల ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా, ఆనందకరంగా వుండగలదని సెలవిచ్చేసరికి ఐశ్వర్య కూడా అలాగేనని ఇప్పుడు నాన్‌వెజ్ జోలికి అస్సలు వెళ్లడం లేదట. ఈ మార్పుకి అసలు కారణం అభిషేక్ బచ్చన్‌తో పెళ్లికేనని చెవులు కొరుక్కుంటున్న వాళ్లూ వున్నారు. ఎందుకంటే అభి-ఐస్‌ల పెళ్లి విషయంలో జయాబచ్చన్‌కి కొన్ని అభ్యంతరాలున్నాయని కూడా చెప్పుకుంటున్నారు బాలీవుడ్ జనాలు.**

వున్నాను. కాలేజీకి దగ్గర్లోనే ఓ రూమ్ అద్దెకు తీసుకుని మెస్‌లో భోజనం చేస్తూ 'రాముడు మంచి బాలుడు' అన్నంత బుద్ధిగా చదువుకోసాగాను. నాది సహజంగా నలుగురితో కలిసి మెలిసి తిరిగే మనస్తత్వం కానందున ఎక్కువ స్నేహితులు లేరు.

ఓరోజు అనుకోని రీతిలో నా కంటపడిన దృశ్యం నా దైనందిన జీవితాన్ని అస్తవ్యస్తం చేసింది. మధ్యాహ్నం క్లాసులు లేకపోవడంతో రూమ్‌కి బయలుదేరాను. నేను కాలేజీకి వెళ్ళేటప్పుడు ప్రతిరోజూ నా రూమ్ తాళం చెవి ఇంటి ఓనర్‌కిచ్చి వెళతాను. ఆరోజు కూడా తాళం చెవి కోసం అతడింటికి వెళ్ళి తలుపు తట్టబోయి, లోపలి నుంచి ఏవో గుసగుసలు, వింతైన మూలుగులు వినిపించడంతో సభ్యత కాదని తెల్సినా కొద్దిగా తెరిచి వున్న కిటికీలో నుండి లోపలికి తొంగి చూశాను. అంతర్గతంగా చూడాలనే కోరిక నాతో అలా చేయించింది.

ఆ దృశ్యం చూసిన నా ఒళ్ళంతా ఒకలా కంపించసాగింది. ఇంటి ఓనర్ ఓ ఆడమనిషితో ఏకశయ్యాగతుడై ఉన్నాడు. వారిరువురు వివస్త్రలుగా ఉన్నారు. ఒక్కసారి వెనుదిరిగాను. ఏ.సి. రూమ్‌లో నుండి బయటి వాతావరణంలోకి వచ్చినట్టయింది.

ఊహించని సన్నివేశం ఎదురయ్యేసరికి తీవ్రమైన కలవరం ప్రవేశించింది నా మనసులో. నిశ్చలంగా నిర్మలంగా ఉన్న సరస్సులోకి రాయి విసిరినట్టు, ప్రశాంతంగా ఉన్న నా మనస్సులోకి 'ఆ' అనుభవం పొందాలనే కోరిక ప్రవేశించి మనశ్శాంతి లేకుండా చేయసాగింది.

రోజు రోజుకు వాంఛ వేళ్ళూని బలంగా నాటుకోసాగింది. కాలేజీలోని ఆడపిల్లల వంక దొంగ చూపులు చూడటం మొదలుపెట్టాను. ఇదివరకట్లా ఎవరితోనూ ఫ్రీగా మాట్లాడలేకపోతున్నాను. పదే పదే అదే సన్నివేశం గుర్తుకు రాసాగింది. చదువులో వెనుకబడ్డాను.

ప్రిపరేషన్ హాలిడేస్‌కి మా స్వగ్రామానికి వెళ్ళాను.

ఎన్నో రోజులు జబ్బుతో మంచాన పడిన వాడిలా ఉన్న నన్ను చూసి అమ్మా నాన్న చాలా బాధపడ్డారు. అమ్మయితే ఏవో మంత్రాలు, తాయెత్తులూ అంటూ చాలా చాలా చేసింది.

ఓ సాయంత్రం మా పొలాల వెంబడి తిరుగుతున్న నాకు వంగుని చేలో కలుపుతీస్తున్న రాజమ్మ కనబడింది. రాజమ్మ, వాళ్ళ ఆయన, కల్సి పొలం పనుల్లో, ఇంటి పనుల్లో అమ్మకు నాన్నకు చేదోడు, వాదోడుగా వుంటారు. మా పెరడు గోడకానుకుని ఓ చిన్న రేకుల షెడ్‌లో కాపురముంటున్నారు.

రాజమ్మను వెనుక నుంచి గమనించసాగాను. చీరను పైకి ఎగ్గట్టి చేలో కలుపు తీస్తోంది. కాయకష్టం చేసిన శరీరం బలిష్టంగా వుంది. ఇంతలో తను వెనక్కు తిరిగి ''ఓ చినబాబూ! మీరా బాగున్నారా! ఎంత పగలనక, రాత్రనక కష్టపడి చదివితే మాత్రం ఆరోగ్యం చూసుకోవద్దా! చూడండి ఎలా చిక్కిపోయారో.. ఇక్కడున్నప్పుడు దొరబాబులా వుండేవారు. అమ్మగారు, అయ్యగారు మీ గురించి ఎంత ఆందోళన పడుతున్నారో'' అంది.

ఆమె మాటల్లో స్వచ్ఛత, ఆత్మీయత నిండిన పరామర్శ, పలకరింపు. కానీ..నాకు అవేమీ విన్పించలేదు. ఆ చనువు నన్నింకోలా ప్రేరేపించింది.

ఒక్కసారి ఆ అనుభవం రాజమ్మ ద్వారా చవి చూస్తేనో! ఆలోచించసాగాను. ఎక్కడ లేని హుషారొచ్చింది. నా సమస్యకి ఓ పరిష్కారం దొరికినట్టయింది. ఆ ఆలోచనలే మనిషి చేత పనులు చేయిస్తాయి. అవి మంచి ఆలోచనలయితే సత్ఫలితాలు, దురాలోచనలయితే దుష్ఫలితాలు వస్తాయి.

రాత్రి ఇంట్లో అమ్మ నాన్న పడుకున్నారని నిశ్చయించుకున్నాక నెమ్మదిగా పెరటి తలుపు తీసుకుని రేకుల షెడ్‌లో ప్రవేశించాను. ఆమె భర్త ఊళ్ళో లేకపోవడంతో నా పని మరింత సులువయింది.

షెడ్‌లో కిరసనాయిల్ లాంతరు మినుకు మినుకు మని వెలుగుతోంది. కొంచెంసేపు ఏమీ స్పష్టంగా కనబడలేదు. క్రమంగా నా కళ్ళు ఆ కాంతికి అలవాటుపడ్డాయి. ఆ కొంచెం వెలుతురులో రాజమ్మను పరిశీలనగా చూశాను. పగలంతా పనిచేయడం వలన అలసి ఆదమరచి నిద్రపోతోంది. పైట పూర్తిగా తొలగిపోయింది. చీర అస్తవ్యస్తమై అర్ధనగ్నంగా వుందామె. ఆబగా చూడసాగాను.

కోరికతో వేడెక్కిన శరీరం, వివేకం కోల్పోయిన మనసు రాజమ్మను ఆక్రమించుకోవడానికి తొందర చేయసాగాయి.

మనిషిలో ఉద్వేగం, ఆవేశం ఎక్కువైనప్పుడు వివేకం విజ్ఞత అడుగున పడతాయి.

నేను బలంగా మీద పడటంతో నిద్దరలో ఉలిక్కిపడింది రాజమ్మ. జరుగుతున్నదేమిటో అర్థంకాక, కళ్ళు తెరచి నన్ను చూసి ''చినబాబూ ఏమిటీ పని వదలండి'' గింజుకుంటూ లేవడానికి ప్రయత్నించసాగింది. ''ప్లీజ్ రాజమ్మా...ప్లీజ్ ఈ ఒక్కసారి కాదనకు'' చిన్నపిల్లాడు తాయిలం ఇమ్మని బ్రతిమలాడుతున్నట్టు అంటూ

## సన్నబడిన సమీరా రెడ్డి

**సమీరా రెడ్డి చూడ్డానికి బొద్దుగా కొండొకచో లావుగా కూడా కనిపిస్తుంది కదా! ఇలా వున్నా సినిమాల్లో అవకాశాలు తగ్గడం చాలామంది తారల విషయలో నిజమైంది. అందుకనే కాబోలు ఈమధ్య సమీరా స్లిమ్‌గా మారేందుకు చాలా కష్ట పడుతోందని బాలీవుడ్ జనాల ఉవాచ. ఈ విషయంలో కాస్త సక్సెస్ అయిందిట కూడా. తాజాగా కాస్త సన్నబడిన సమీరాను చూసిన వాళ్లంతా వావ్ చాలా కొత్తగా అందంగా వున్నావ్ అంటూ తెగ పొగిడేస్తున్నారట.**



ఏదేదో చేయసాగాను. ఒక్క ఉదుటున నన్ను బలంగా నెట్టి చెదిరిన బట్టలు సర్దుకుని లేచి నిలబడింది. మళ్ళీ ఆమెను పట్టుకునే ప్రయత్నం చేయబోయాను. చెంప ఛెళ్‌మన్పించింది. ''పెళ్ళికి ముందు 'ఇదే పని' రేపు నీక్కాబోయే భార్య చేస్తే...'' రోషంగా ఆవేశంగా నిలదీసింది. మళ్ళీ సముదాయించడానికన్నట్టు ''పిడికిలి మూసినంతసేపే గుట్టు.. అది విప్పేస్తే అంతా రట్టే. ఆడా మగా సంబంధాలు అట్టాంటివే...చదువుకున్న వాడివి మంచివాడివి. నీవు ఇట్టాంటి దారిలో నడవరాదు'' హితవు చెప్పింది తనకున్న జ్ఞానంతో.

ఒప్పుచెప్పగల జ్ఞానం అందరికీ లేకపోవచ్చుగాని తప్పుని గుర్తించే తెలివిమాత్రం అందరికీ కాస్తో.. కూస్తో ఉండి తీరుతుంది.

పాలపొంగుమీద నీళ్ళు చిలకరించినట్టుంది నా పరిస్థితి. అవమానభారంతో బయటకొచ్చేశాను. పెరటి గుమ్మం ముందు నాన్న నిల్చున్నారు. సిగ్గుతో చితికిపోయాను. భూమి రెండుగా చీలి అక్కడికక్కడే అందులో కూరుకుపోతే బావుండునన్పించింది. నాన్నగారు నన్ను పొదివి పట్టుకుని ఇంట్లోకి తీసుకెళ్ళి సోఫాలో కూర్చోబెట్టారు. అమ్మ మంచినీళ్ళు తెచ్చిచ్చింది. త్రాగాను.

నా చెరో ప్రక్క అమ్మ నాన్న కూర్చున్నారు.

''చూడు బాబూ! సృష్టిలో మనిషి జీవితం చాలా విలువైనది. మంచి చెడు విచక్షణ జ్ఞానాన్ని కేవలం మనిషికి మాత్రమే భగవంతుడిచ్చాడు. ప్రతిక్షణం అనేక కోరికలు మనిషిని ఒత్తిడి చేస్తాయి. కోరికలు అవసరాలు కావు. ఈ వయసులో నీవు చేసిన తప్పు భవిష్యత్‌లో నిన్ను శాసించగలదు. తప్పు చేశావంటూ అనుక్షణం నిలదీస్తున్న నీ మనసుకు సమాధానం చెప్పడం చాలా కష్టం. ఈ శరీరానికి గాలి, నీరు, ఆహారం ఎంత అవసరమో స్త్రీ, పురుష సంబంధం కూడా అంతే. అది ప్రకృతి ధర్మం''

''తొలి సమాగమపు అనుభూతిని ఆనందాన్ని పెళ్ళి తర్వాత జీవిత భాగస్వామితోనే పొందాలని మన పెద్దలు ఆచారాలు, సంప్రదాయాలు, నియమాలు, కట్టుబాట్లు ఏర్పరిచారు. కానీ క్షణికావేశాలకు లోనై, ఇంద్రియ నిగ్రహం కోల్పోయి, నైతిక విలువలకు నీళ్ళొదిలి ఆధునికత పేరుతో వ్యసనాలకు బానిసలై తమ నిండు జీవితాలను పతనం చేసుకుంటున్నారు. నేడు ప్రపంచాన్ని పట్టి కుదిపేస్తున్న 'ఎయిడ్స్' మహమ్మారికి ముఖ్య కారణం విచ్చలవిడి శృంగారమే''

తండ్రి మాటల్లో ఎన్నో జీవిత సత్యాలు, చేదు నిజాలు.

''విజ్ఞానాన్ని పెంచే మంచి పుస్తకాలు చదువు. శీలాన్ని పెంపొందించే జీవితాన్ని సరిదిద్దుకునే అవగాహన ఏర్పడేలా చేసేదే సరైన విద్య. ఒక లక్ష్యం పెట్టుకుని క్రమశిక్షణతో ముందడుగు వెయ్యి. అర్థం లేని తొందరపాటు అనర్థాలకు మూలం. బలహీనత ప్రతి ఒక్కరిలోను వుంటుంది. దాన్ని అధిగమించాలి''

నన్ను సంస్కరించే ప్రయత్నంలో సుదీర్ఘంగా చెప్పి ముగించారు నాన్నగారు.

తలవంచుకుని అంతా విన్న నా తలని ఆప్యాయంగా నిమిరింది అమ్మ. అమ్మ కళ్ళల్లోకి చూశాను. ''నీ ద్వారా మేము తల ఎత్తుకు తిరగాలి కానీ తలదించుకునేలా చేయకూడదు. మన పరువు మర్యాదలకు తలవంపులు తెచ్చే పని చేయనని నాకు మాటివ్వు'' అమ్మ నా ముందుకు చేయి చాచింది. అమ్మ చేతిలో చేయి వేశాను నిశ్చయంగా.

తాను చేసిన తప్పును హృదయపూర్వకంగా అంగీకరించిన వ్యక్తి ఎప్పటికీ తప్పు చేయడానికి ఒప్పుకోడు. అమ్మకిచ్చిన మాట నిలబెట్టుకున్నాను. క్రమశిక్షణతో విజయపథంలోకి పయనించాను. ప్రస్తుతం...'' వెనుక నుంచి కిసుక్కున నవ్వు విన్పించడంతో గతంలోంచి బయటకు వచ్చి ఆమె వైపు చూశాడు మధుకర్.

చిలిపిగా నవ్వుతోంది మంజీర. ఇందాకటి సీరియస్‌నెస్ లేదా ముఖంలో.

''నేను ఇంతలా చెప్తుంటే నీకు నవ్వులాటగా వుందా? నువ్వే కదా నా కేరెక్టర్ మంచిది కాదని ఏదేదో అన్నావ్'' కోపంగా, ఉడుకుమోత్తనంగా అన్నాడు.

''అన్నాను...కానీ..'' అర్థోక్తిగా ఆగింది.

''ఆ..కానీ..'' చెప్పు అన్నాడు.

''నాకిదంతా ముందే తెల్సు''

''తెల్సా'' నివ్వెరపోయాడు.

''అయితే ఇంట్రస్టింగ్‌గా వుందని మళ్ళీ నాతో చెప్పించుకున్నావా?'' వ్యంగం ధ్వనించిందతడి స్వరంలో.

''అదేంకాదు..ఇంకో గంటవరకూ దుర్ముహూర్తం వుందీ, అంతవరకూ ఎలాగోలా నీవే కంట్రోల్ చేయాలి అని ఇందాక బయట పెద్దవాళ్ళు చెప్తేనూ..'' మంచం మీద మల్లెల్ని గులాబీలను చేతితో అటు ఇటు కదిలిస్తూ తలవంచుకుని అంది, అలా చేయడంలో తన తప్పేమీ లేదన్నట్టూ.

''అయితే నామీద నీకు ఎలాంటి అనుమానం లేదా?'' నిర్ధారణ కోసం అన్నట్టు అడిగాడు.

లేదు అన్నట్టు తలాడించి లేచి నిలబడింది. ''మంచి వ్యక్తిత్వం, ఔన్నత్యం, ఆశయాలు గల మీలాంటి భర్త దొరకడం నా అదృష్టం. నిజం చెప్పటానికి ఒప్పుకోవటానికి మనిషికి మంచి లక్షణం వుండాలి. అది మీలో ఉంది'' అంది ఆరాధనగా.

''అబ్బో చాలా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావే! నీకు చక్కగా మాటాడటం కూడా చేతనవునన్నమాట'' అంటూ నెమ్మదిగా మంజీరను సమీపించి ఒడిసి పట్టుకునే ప్రయత్నం చేయబోయాడు.

అతడికి అందకుండా తప్పించుకునే ప్రయత్నంలో ఆమె పైట చెంగు మధుకర్ చేతికి చిక్కింది. ఆ చెంగుని విసురుగా లాగడంతో ఆమె బొంగరంలా తిరగడం వలన మూడొంతుల చీర అతడి చేతిలోకి వెళ్ళింది.

వెంటనే రెండు చేతుల్ని గుండెలపై కప్పుకుంది. కానీ..అది వృథా ప్రయత్నమే. పలుచని లోనెక్ బ్లవుజ్‌లో నుండి ఆమె ఎద సంపద ఏ క్షణంలోనైనా పొంగిపొరలే క్షీర కలశాల్లా వుంది. నాజూకైన ఆమె మేని వంపులు అతడ్ని మరింత రెచ్చగొట్టసాగాయి.

పగడపురంగు సంతరించుకున్న ఆమె అధరాలు చిన్నగా కంపించసాగాయి. కాంక్షల కొలిమిలో కాలుతున్న అతడి శరీరం ఏదో కావాలని మారాం చేయసాగింది.

చీరను అలా వదిలేసి ఆమెను కౌగిలిలో బంధించి అధరామృత స్వాదనకు సిద్ధమయ్యాడు. అంతవరకూ గుండెల కడ్డుపెట్టుకున్న చేతుల్ని తనకు తెలియకుండానే అతడి మెడచుట్టూ పెనవేసింది.

అక్షరాభ్యాసం జరిగిన తొలినాళ్ళలో అక్షరాలు దిద్దుతున్న విద్యార్థుల్లా వుంది ఇద్దరి పరిస్థితి.

సుఖ సామ్రాజ్యాన్ని వశపరచుకునే శృంగార చక్రవర్తుల మధ్య సంగ్రామం ఆరంభమైంది. వారి తనువుల్లోని అణువణువూ ఆయుధమై తమ తమ సహకారాన్ని అందించసాగాయి.

ఇదంతా వీక్షిస్తున్న రేరాజు మబ్బుల మాటుకు మెల్లగా జారుకున్నాడు.

☆

